పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 37 మంది

ప్రధాన పక్షాల అభ్యర్థుల మధ్యే పోటీ

విశాలాంధ్ర-విజయనగరం: ఉత్తరాంధ్ర పట్టభ్రదుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పక్షాలన్నీ ఎవరికి వారే తమ అభ్యర్థి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. తమ అభ్యర్థుల విజయం కోసం విస్త్రుతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల నామినేషన్లు కూడా అట్టహాసంగానే నిర్వహించడంతోపాటు, అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల కీలక నేత లంతా దగ్గరుండి నామినేషన్లు దాఖలు చేయించారు. ప్రధాన రాజకీయ పక్షాల పెద్ద నేతలంతా తమ అభ్యర్థులకు మద్దతుగా నామినేషన్ ప్రక్రియ నుంచే వెన్నంటే ఉన్నారు. ఇక ఈసారి ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ప్రధాన రాజకీయ పక్షాల నడుమే సాగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఎమ్మెల్సీ గా ఉన్న పివిఎన్ మాధవ్ , మరోసారి పోటీకి సిద్ధపడ్డారు. వైసిపి అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ బరిలోకి దిగగా, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి పోటీ చేస్తున్నారు. టిడిపి గతంలో ప్రకటించిన గాదు చిన్నికుమారిలక్ష్మి స్థానంలో అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ పరిధిలోని రావికమతం మండలానికి చెందిన రిటైర్డు అధ్యాపకుడు వేపాడ చిరంజీవిరావును అభ్యర్థిగా ఎంపిక చేసింది. చిరంజీవిరావుకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ సభ్యత్వం ఇవ్వ డంతోపాటు పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిం చారు. ఇక పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా కోరెడ్ల రమాప్రభ బరిలో ఉన్నారు. వీరితో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కూడా పోటీకి సై అంటున్నారు. మొత్తం 44 అభ్యర్థులు 70 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల స్క్రూటీ లో నాలుగు నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 40మందిలో జి.మల్లునాయుడు, ఈర్లె శ్రీరామమూర్తి, బి చంద్రకళ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 37 మంది ఎమ్మెల్సీ బరిలో మిగిలారు. తమ అభ్యర్థులను గెలిపించా లంటూ ప్రధాన రాజకీయ పక్షాల ఇప్పటికే ప్రచా రాన్ని ముమ్మరం చేశాయి. పట్టభద్రులను కలిసి ప్రసన్నం చేసుకునే పనిలో ఆయా అభ్యర్థుల మద్ద తుదార్లు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగ సంఘాలను కలిసి తమ అభ్యర్థికి మద్దతు ప్రకటించాలని కోరుతున్నారు. మార్చి 11వరకు ఎన్నికల ప్రచారానికి సమయం ఉంది. 13 ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

అన్నార్తుల ఆకలి బాధను తీర్చడంలోనే నిజమైన ఆనందం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : అన్నార్తుల ఆకలి బాధను తీర్చడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్య క్షులు ఈశ్వర్ కౌశిక్, డిప్యూటీ మేయర్ కోల గట్ల శ్రావణి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని స్థానిక తెరిసా క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా సర్వజన ఆస్పత్రి ఆవరణ లో తమ చేతుల మీదుగా రోగుల కుటుంబ సభ్యులకు,పేదలకు ఆహార పదార్థాలను అందించి, తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక దినములలో పేదలను ఆదుకోవడం వల్ల స్వాసంతృప్తి లభిస్తుందన్నారు. సమాజ హితం కోరి చేసే ఏ మంచిపనికైనా ఆదరణ ఉంటుందన్నారు. ఈ ఉద్దేశంతోనే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గారి చొరవతో నగరంలో నాలుగు చోట్ల ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. తద్వారా అన్నార్తులకు ఆకలి బాధలను తీర్చే అవకాశం ఏర్పడిందన్నారు. మదర్ తెరిసా ఆశయ సాధన కోసం తెరిసా క్లబ్ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెరిసా అధ్యక్షులు కురియకోస్, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చట్టం, సైన్స్ జీవితంలో ఒక భాగం

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో న్యాయమూర్తి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: చట్టం, సైన్స్ జీవితంలో ఒక భాగమని ఎస్.కోట జూని యర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి అన్నారు. ఎస్.కోట మండలం లోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మి సిబిఎస్ ఈ. పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను న్యాయమూర్తి ప్రారంభించారు. జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి, మండల విద్యాశాఖాధికారి పెంట సత్యనారాయణ, జె.ఎన్.వి. ప్రిన్సిపాల్ వి.దుర్గాప్రసాద్, పాఠశాల యాజమాన్య ప్రతినిధి డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, కోలపర్తి రాజేంద్రప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, పి.ఆర్.ఎన్.డి.ఎడ్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకట రమణ, బీపీఈడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ్ రామ్ జ్యోతిప్రజ్వలన చేయటంతో పాటు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, వైద్యులు, ఇంజినీర్లు న్యాయవాదులు, న్యాయమూర్తులు కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు బాగుందని ప్రశంసించారు. ఎంఈఓ పెంట సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులై చదివిన పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఇదే తాము కోరుకునేదని సూచించారు. ప్రాజెక్టుల రూపకల్పనకు కృషిచేసిన సైన్సు ఉపాధ్యాయులు కే.ఉమా మహేశ్వరరావు, వి.చంద్రశేఖర్, కే.తులసి, లీలాప్రశాంతిలను ప్రాజెక్టుల పనితీరును ఆంగ్లంలో వివరించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-డెంకాడ : మూడు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేస్తున్న డాక్టర్ వ్యాపార చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అనపర్తి మాజీ శాసనసభ్యులు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు బుధవారం వారు డెంకాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పట్టభద్రుడు అయిన ఓటరు కలిసి ఓటు అడగాలని నిర్ణయించామని చెప్పారు నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రతో బంగారు రాజు శంకర మాజీ ఎంపీపీ అంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. విద్యావంతుడైన చిరంజీవిని గెలిపిస్తే పట్టబద్దుల సమస్యల పట్ల అవగాహన ఉన్నందున వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని చెప్పారు కావున ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టించి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు నెల్లిమర్ల మండలం టీడీపీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్ రావు , నెల్లిమర్ల నగర పంచాయతి అధ్యక్షులు బైరెడ్డి లీలావతి

విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు విజయనగరం పార్లమెం టరీ టీడీపీ అధికార ప్రతినిధి గేదల రాజారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దంగా భూలోకం డెంకాడ మండలం టీడీపీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు విజయనగరం పార్లమెంటరీ నాగవంశపు కన్వీనర్ ముని పైడయ్య, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పెరిగిన జీతాలతో బకాయిలు చెల్లించకపోతే సమ్మె తప్పదు

ఏఐటియుసి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారి శుధ్య, సెక్యూరిటి కార్మికులకు ప్రభుత్వ జీవో ల ప్రకారం పెరిగిన జీతాలు చెల్లించకపోతే గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె బాట పట్టక తప్పదని ఏ.పి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి), ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు.ఆసుపత్రిల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకి, సెక్యూరిటి గార్డులకి 3 నెలలుగా జీతాలి వ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన జీఓల ప్రకారం వేతనాలు పెంచాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సదుపాయాలు కల్పించాలని, అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి వర్కర్ల పై వేధింపులు ఆపాలని విజయనగరం డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా అనంతరం డిసిఎల్ ఎస్. సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం ఇచ్చి వర్కర్ల సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా బుగత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాలవారీ హాస్పిటల్స్‌లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ఆసుప త్రులని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శాంతియుతంగా పోరాటం చేస్తుంటే టి.వి.టి గ్రూప్, స్మార్ట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు, పాలకుల దన్ను చూసుకుని వర్కర్స్ చేస్తున్న ఆకలి పోరాటాలను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం కాంట్రా క్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్ర తరంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, మహారాజా, ఘోషా, భోగాపురం, నెల్లిమర్ల, గజపతినగరం మొదలైన ఆసు పత్రుల పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, గార్డులు పాల్గొన్నారు.

మిరకిల్ సంస్థను తరిమేయాలని చూస్తున్నారు ...

లోకం ప్రసాద్ మాధవి ఆరోపణ

విశాలాంధ్ర-భోగాపురం: రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందని, కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని మిరకిల్ సంస్థల అధినేత లోకం ప్రసాద్, జనసేన నాయకురాలు లోకం మాధవి అన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో 800 ఎకరాలు కొని మిరకిల్ సంస్థలు స్థాపించాము. 25 సంవత్స రాలుగా ఈ ప్రాంత లో ఉన్న వేల మందికి యువతకు ఉద్యోగాలు ఇచ్చాము. ఇప్పుడు జనసేన ద్వారా ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తుంటే ప్రజలు బాగుపడటం ఇష్టం లేని వైసిపి నాయకులు మా మిరకిల్ సంస్థలలో ప్రభుత్వానికి సంబంధించిన కాలు వలు, రాస్తాలు కబ్జాచేశామని ఆరో పణలు చేస్తూ రెవిన్యూ అధికారులతో హడావిడి చేయిస్తున్నారు. కానీ మేము ఎటువంటి కబ్జాలు చేయ లేదని వాటిమీద ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదన్నా విషయం వారికీ కూడా తెలుసనీ, కానీ వైసిపి నాయకులు రెవిన్యూ యంత్రాంగాన్ని ఉసిగొల్పి మమ్మల్ని భయభ్రాంతులను చేయిస్తున్నారన్నారు. ఇక్కడ కాలు వలు తవ్వి వాటి చుట్టూ పెన్సింగ్ వేస్తామని రెవెన్యూ యంత్రాంగ పలు మార్లు బెదిరిస్తున్నారన్నారు. సుమారు 4500 మంది ఈ ప్రాంత వాసులు మా సంస్థ ద్వారా ఉపాధి పొందు తున్నారని వారందరు ప్రతీ రోజు వచ్చే రోడ్డులో కాలువ తవ్వి పెన్సింగ్ వేస్తామంటున్నారని, ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రాం తంలో ఉన్న స్వాతి, సన్ రే, అలాగే మిగిలి ఉన్న లే ఔట్లో ఉన్న ప్రభుత్వ కాలువలు తవ్వి చుట్టూ పెన్సింగ్ లు వేసే దమ్ముందా అన్నారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుడు రామచంద్ర పేట లో 100,101 సర్వే నెంబర్ లో ఉన్న డి పట్టా భూమిలో క్రషర్ నిర్మించి వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వ భూములలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని వైసిపి నాయకులకు తెలియదా అన్నారు. దీని పై స్థానిక తహసీల్దార్ కు, కలెక్టర్ కు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని, వై సి పి నాయకులకు ఒక న్యాయం మిగతా వారికీ ఒక న్యాయమా అన్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గేదేలేదని, అధికార దుర్వినియోగం చేస్తున్న రాజకీయనాయకుల ఆటలు ఇక సాగనివ్వమని, జనసేన అంటే విపరీతమైన భయం వైసిపి నాయకులకు ఉందని, జనసేన ద్వారా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కృషి చేస్తామన్నారు.

9న ఉత్తరాంధ్ర జిల్లాల యూత్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువజనలకు పై అవలం బిస్తున్న వ్యతిరేక విధానాల పైన అఖిలభారతయువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల యూత్ వర్క్ షాప్ మార్చి 9న విజయనగరంలో ఉన్న కామ్రేడ్ దాసరి నాగభూషణరావు అమర్ భవన్ వద్ద యూత్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు అఖిలభారత యువజన సమాఖ్యజిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న తెలిపారు. బుధవారం బొబ్బిలిలో కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనం వద్ద వర్క్ షాప్ కు సంబంధించిన కరపత్రాలను యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట విడు దల చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవల ంబిస్తున్న యువజన వ్యతిరేక విధా నాల పైన అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని దేశంలో ఉన్న నిరు ద్యోగులు అందరికీ ఉపాధి అవకా శాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర నాయకత్వం పాల్గొని దిశా నిర్దేశం చేస్తారని తెలి పారు. ఈ వర్క్‌షాప్ లో ఉత్తరాంధ్ర జిల్లాలు అయిన అనకాపల్లి. అల్లూరి సీతారామరాజు. విశాఖపట్నం పార్వతీపురంమన్యం. విజయనగరం. శ్రీకాకుళం జిల్లాల లో ఉన్నటువంటి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డివిజన్ నాయకులు తులసిరావు, మహమ్మద్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శృంగవరపుకోట
జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.28/2022 IN O.S. 57/2019
Between:
కోదేటి సత్యన్నారాయణమూర్తి ....D.Hr-Plaintiff
And:
పాదం సత్యన్నారాయణ ....J.Dr-Defendant
To:
పాదం సత్యన్నారాయణ తండ్రి లేటు మరియాస్ అప్పారావు 4వ లైన్ మునసబ్ వీధి, శృంగవరపుకోట గ్రామం మరియు మండలం, విజయనగరం జిల్లా.
తే: 06-03-2023 ది
యిందుమూలముగా మీకు ఆదేశించడ మేమనగా శ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, శృంగవరపుకోట వారి ఆదేశాను సారము పై నెంబరు E.P.లో అటాచ్ కాబడిన ఆస్తిపై శ్రీ కోర్టువారి తదుపరి ఆదేశం మేరకు మీరు గాని, మీ అనుచరులు గాని, దాన, క్రయ, విక్రయ వంటి అన్యా క్రాంతములు జరపరాదని అట్లు జరిపిన చెల్లనేరవని, మీకు తెలియజేయడమైనది. కావున మీరు తేది:06-03-2023ది న శ్రీ కోర్టు వారి ముందు మీరు హాజరు కావలసినదిగా ఆదేశించడమైనది.
తేది: 06-03-2023
B.Trimurtulu,Advocate
Srungavarapukota
Cell: 9959202348

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించండి

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివ రామకృష్ణ

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం కోసం మంగళ వారం మండలంలోని అన్నంరాజుపేట గ్రామంలో టీడిపి రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి కరణం శివరామకృష్ణ పర్యటించారు. గ్రామంలోని పట్టభ ద్రుల ఇళ్లకు వెళ్లి కలసి ఓటు వేయాలని కోరారు. అలాగే టీచర్లు, విద్యార్థులకు, పట్టభద్రులకు టీడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి కరపత్రమును ఇచ్చి మీ అమూల్య మైన ఓటు హక్కు వినియోగించుకోవాలని, మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. మేధావుల తరపున చట్టసభలో చదువుకున్న ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అనుభవం ఉన్న చిరంజీవి రావు వాణి వినిపించే అవకాశం పట్టభద్రులకు న్యాయం చేసేలా అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నేత ఎన్నింటి అప్పలరాజు, యువనేత ఎన్నింటి వినోద్‌తోపాటు దత్తిరాజేరు మండల టీడీపీ నేత మిత్తిరెడ్డి ఈశ్వరరావు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అప్పల నరసయ్య విస్తృత ప్రచారం

విశాఆంధ్ర-గంట్యాడ: మండలం లోని పలు గ్రామాల్లో గజపతి నగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. కొటారు బిల్లి, నరవ, నందం, జగ్గపురం, నీలావతి, పెనసం, గోడియాడా, కీర్తిభర్తీ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అక్క చెల్లెమ్మ ఇబ్బంది పడకూడదని రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన వైయస్సార్ పార్టీ నాయకుడు జగనన్నకే సాధ్యమైందని ఆయన బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజుసుధాకర్ కు ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు గృహసారథులు పార్టీ కార్యకర్తలు నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, జెడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి, ఎస్సీసెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

కోటసీతారాంపురంలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కోట సీతారాం గ్రామంలో బుదవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈప్రమాదంలో గ్రామంలోని రెడ్డి కాశింనాయుడుకు చెందిన 60 ధాన్యం బస్తాలు, యామలపల్లి అప్పారావుకు చెందిన 45 బస్తాలు, యామాలపల్లి ప్రసాదుకుచెందిన ఆరుబస్తాల ధాన్యం పూర్తిగా కాలిపోయాయి. వీటివిలువ 90వేల రూపాయల ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దీంతో పాటు ఆరుగురు రైతులకు చెందిన 10గడ్డి కుప్పలు దగ్ధమయ్యాయి. ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల నష్ట పోయామని రైతులు తెలిపారు. రైతుల పశువులకు మేతకోసం ఉంచిన గడ్డివాములు కాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. బొబ్బిలి నుండి అగ్నిమాపక సిబ్బంది విచ్చేసి మంటలను అదుపు చేశారు. సంఘటన జరిగిన సమాచారం అందుకున్న సీతానగరం ఎస్ఐ నీలకంఠం, సర్పంచ్ ఉడమల జయలక్ష్మి, ఎంపీటీసీ యాల్ల అరుణ కుమారి తదితరులతో పాటురెవెన్యూ పర్యవేక్షకులు పొట్నూరు కరుణాకర్, గ్రామ రెవెన్యూ అధికారి చుక్క ఉదయ్, వ్యవసాయ సహాయకుడు వాసు తదితరులు సందర్శన చేశారు.రైతుల అవేదనను మండల వ్యవసాయ అధికారి అవినాష్,తహాశీల్దార్ ఎన్వీ రమణ దృష్టిలో పెట్టగా జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.

ద్విచక్ర వాహనాలు వేలం : పట్టణ ఎస్సై ఫక్రుద్దీన్



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ పోలీసు స్టేషన్ లో నాటు సారా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను ఈనెల 7వ తేదీన పట్టణ పోలీసు స్టేషన్ లో 9 ద్విచక్ర వాహనాలు వేలం వేయడం జరుగుతుందని పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపారు. కావున ఉత్సాహ వంతులు ఉదయం పదకొండు గంటలకు పోలీసు స్టేషను కు వచ్చి వేలం లో పాల్గొని, వాహనానికి నిర్ణయించిన ధరకు తక్కువ కాకుండా నిబంధనల ప్రకారం వేలంలో పాల్గొనాలని కోరారు.

సార్వత్రిక టీకాలో నిర్దేశించిన సూచనలు తప్పక పాటించాలి

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఇమ్యూనైజేషన్ అధికారి

విశాలాంధ్ర-పాలకొండ: మండలం లో గల అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్యునై జేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి ప్రగతి నివేదికలను పరిశీలించారు. ప్రతి బుధ, శని వారాల్లో నిర్వహించే సార్వత్రిక టీకా కార్యక్రమంలో నిర్దేశించిన సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. గర్భిణీ లకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తి స్థాయిలో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, ఈ వివరాలను నమోదు చేయాలన్నారు. చిన్న పిల్లల్లో శ్వాస సంబంధిత వ్యాధులు గుర్తిస్తే వెంటనే చికిత్స అందించి తీవ్రతను బట్టి ఆసుపత్రికి, అత్యవసర సేవల విభాగానికి రిఫర్ చేయాలని, ఈ అంశాలపై దృష్టి సారించడం ద్వారా మాతా శిశు మరణాలు నివారించవచ్చని సూచించారు. అనంతరం పట్టణంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన హిమోగ్లోబిన్ పరీక్షల వివరాలను పరిశీ లించారు. రక్తహీనత, పోషకాహారం, సీజనల్ వ్యాధులు, రోగ నిరోధక శక్తి పలు అంశాలపై డిఐఒ జగన్మోహనరావు విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వి. కమల్ నాథ్, డాక్టర్ బి. సౌజన్య, సూపర్ వైజర్స్, ఆఫీసు సూపర్ వైజర్ జయాగౌడ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిరంజీవిరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

టీడీపీ ఇన్చార్జి తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టి జగదీశ్వరి పిలుపునిచ్చారు. బుధవారం జియ్యమ్మవలస మండలం చిన మేరంగి, అల్లు వాడ జోగులుదుమ్మ , శిఖ బడి, జిఎంవలస దంగ భద్ర, గెద్ద సింగిపురం ,అలమండ పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలంటే రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసే పార్టీ బలపరిచే చిరంజీవిరావును గెలిపించాలన్నారు. ఈ ఈ ప్రచారంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సుబ్రహ్మణ్యం రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సుబ్రహ్మణ్యం కోరారు బుధవారం నాడు మండలంలో గల చిన మెరంగి శత్రుచర్ల నివాసంలోకురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో ఐదు మండలాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేసే వేపాడ చిరంజీవిరావును ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు ఉత్తరాంధ్రలో చిరంజీవిరావుకు కురుపాం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రావాలని సూచించారు. సమన్వయ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మండల క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కురుపాం మేజిస్ట్రేట్ గా రోహిణీ రావు బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర-కురుపాం: కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ నూతన న్యాయ మూర్తిగా మద్ది రోహిణి రావు బుధవారం పార్వతీపురం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.సౌజన్య నుంచి బాధ్యతలు స్వీకరించారు. అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తా మని, న్యాయ చట్టాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల. శ్రీనివాస్, న్యాయవాదులు బరాటం. చంద్రమౌళి, ఐతం వాసుదేవ రావు, కుమారస్వామి, సూర్యనారాయణ సోమయాజులు, ఎ.ఎల్విన్ పేట సిఐ సత్యనారాయణ, ఎస్ ఐలు ప్రసాద్, షణ్ముఖరావు, బివి నాగభూషణం, రవిప్రసాద్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రాష్ ప్రోగ్రాం ద్వారా మంచినీటికి ఇబ్బంది ఉండకూడదు

విశాలాంధ్ర-కొమరాడ: ఎంపీపీ శెట్టి శ్యామల మండలంలో 31 పంచాయతీ ఉన్న గ్రామాల్లో రాబోయే రెండు నెలలు మంచినీటి కొరత లేకుండా ఉండాలని బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉదయం ఎంపీపీ చిట్టి శ్యామల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ గ్రామాల్లో పూర్తిగా రానున్న ఎండాకాలం కాబట్టి మంచినీటి కొరత లేకుండా కాష్ ప్రోగ్రామ్ ద్వారా ప్రతి పంచాయతీ ప్రతి గ్రామానికి వెళ్లి మంచినీటి బోర్లు అలాగే రక్షిత మంచినీటి ట్యాంకులు బాగు చేస్తారన్నారు రోజుకు ఒక గ్రామంలో ఆ గ్రామంలో పాడైపోయిన బోర్లు గుర్తించి వెంటనే మరమ్మతు చేసి మంచినీటి అందించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన ఇన్చార్జ్ ఎంపీడీవో ఎల్వి అప్పారావు వైసిపి సీనియర్ నాయకులు శెట్టి మధుసూదన్ రావు ఎం సింహాచలం గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి ఏఈ నవీన్ అలాగే సిబ్బంది పాల్గొన్నారు.

వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రులఅభ్యర్థిగా టీడీపీ తరుపున పోటీచేస్తున్న డాక్టరు వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పార్వతీపురం నియోజక వర్గం పరిశీలకులు గోవిందరాజులు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, టీడీపి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కోరారు.బుదవారం వారంతా పట్టణంలోని విద్యాసంస్థలలోను, ప్రధానకూడళ్ళులోను, వివిధ సంస్థలలో, కార్యాలయాల్లో, వార్డులలోను ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. విద్యావంతుడు చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.ప్రతీ ఒక్కరూ ఆలోచన చేసి ఓటును వేయాలని కోరారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి సిరిపురపు భాష్కరరావు, రెడ్డి శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు దొగ్గ మోహన్,కోలా మధుసూదనరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు గర్భాపు ఉదయభాను,బంకపల్లి రవికుమార్, సంబంగి తిరపతిరావు, నారాయణరావు, శంకరరావు, కెంగువ ప్రదీప కుమార్ శివ, పోలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నదే గృహసారధి ప్రధాన కర్తవ్యం

ఎమ్మెల్యే అలజంగి జోగారావు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వానికి అను సంధానం చేసి వారికి ఆసరాగా నిలవాలన్నదే ప్రతీ గృహసారధి ప్రధాన కర్తవ్యమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పురపాలక సంఘ పరిధిలో గల మొత్తం 15 వార్డు సచివాలయాల వారీగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై వరుస సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ బుధవారం బెలగాం వైకెఎం కాలనీలో 10వ వార్డు సచివాలయంనకు చెందిన 19వ వార్డు కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలతో కలసి నిర్వహించిన గృహసారదుల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొన్నారు. గృహ సారథులు యొక్క బాధ్యతలను, విధి విధానాలను, పార్టీ అభివృద్ధిలో వారి భాగస్వామ్యంపై వివరించడంతో పాటు వచ్చే మార్చి నెల 18వ తేదీ నుంచి గృహ సారథులు ఇంటింటికి వెళ్లి నిర్వహించబోయే "జగనన్నే మాభవిష్యత్తు" ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలపై వివరించారు. వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే అంతిమ లక్ష్యంగా చేసుకుని రానున్న 2024 సంవత్సరం సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించడమే ప్రధాన కర్తవ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులపై ఉందని అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమాయత్తం అవ్వాలని, ముఖ్యంగా సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీమీ పరిధిలో గల ప్రతీ ఇంటికి వాలంటీర్ల సహకారంతో వెళ్లి వారి అవసరాలను గుర్తించి వాటి పరిష్కా రానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావ డం, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా ఈ మూడున్నరేళ్ళకాలంలో వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరించి వారి పూర్తి మద్దతు కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అందుకు వారి దీవెనలు అందివ్వాలని కోరుతూ రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో జోరుగా పాల్గొనాలని కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఎఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, ఎఎంసి డైరెక్టర్ జి. గాయత్రి, వార్డు కౌన్సిలర్లు తెలుగు బోదయ్య, ఎస్.లావణ్య, వై. త్రినాధ, వార్డు ఇంచార్జీలు వైసిపి సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు బోను ఆదినారాయణ, ఆర్వీఎస్ కుమార్, డి. దేవి, ఎం. తవిటి నాయుడు, సిహెచ్ సూర్యప్రకాష్, వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లెప్రసీ కాలనీకి తాగునీటిని సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని లెప్రసి బాపూజీ కాలనీలో నివాసముంటున్న ప్రజలకు త్రాగునీటిని సక్రమంగా అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంఘం డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం ఆయన ఆ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన కాలనీ వాసులతో కలిసి మీడియా ముఖంగా మాట్లాడారు. పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లెప్రసీ కాలనీలో సుమారు 18 ఇల్లు ఉన్నాయని, గత సంవత్సర కాలంగా వీరికి తాగునీరు సక్రమంగా అందడం లేదని, ఫలితంగా నీటి అవసరాలను తీర్చుకు నేక్రమంలో వారికి తిప్పలు తప్పడంలేదని మండిపడ్డారు. ముఖ్యంగా వీరిలో కొంతమంది నడవలేని పరిస్థితిలో ఉన్నారని కావున అధికారులు, ప్రజాప్రతి నిధులు ఈ కాలనీపై దృష్టి సారించి తాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరారు.

వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రాలు ఇబ్బందికరం

ఎపి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం విజ్ఞప్తి

విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వ పాఠశాలల్లో మార్చి 9వ తేదీ నుండి నిర్వ హించనున్న ఎఫ్ఏ 4 పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను వాట్సప్ ద్వారా పంపించడం వలన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కావున విద్యాశాఖ ద్వారా పరీక్షల ప్రశ్నాపత్రాలను పాఠశాలలకు సరఫరా చేయాలని ఎపి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పరీక్షలకు ప్రతీ ఏడాది ప్రశ్నపత్రాలను విద్యాశాఖ సరఫరా చేయడం జరుగుతోందన్నారు. ఇటీవల కాలంలో పరీక్షల నిర్వహణ విధానంలో పలు మార్పులు చేస్తూ వస్తున్నారని, ఎఫ్ఎ1 పరీక్షలకు ఓఎంఆర్ విధానాన్ని అమలు చేశారన్నారు. అయితే ఎఫ్ఎ2 పరీక్షలకు ప్రశ్నపత్రాలను సరఫరా చేయకుండా వాట్సప్ లో ఇచ్చారని, ఇందువల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బోర్డుపై ప్రశ్నపత్రం చూసి రాసుకుని, మళ్ళీ జవాబులను రాయడానికి చాలా సమయం పట్టిందని, ప్రశ్నపత్రంలో చిత్రాలతో కూడిన ప్రశ్నల విషయంలో అయితే చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఎఫ్ఎ 3 పరీక్షా ప్రశ్నపత్రాలు కూడా ఎనిమిది పేజీలు ఇచ్చారని, ఇన్ని పేజీలు చదివి, అవగాహన చేసుకుని పరీక్షలు రాయడం ప్రాథమిక పాఠశాల చిన్నారులకు ఇబ్బందిగా ఉందన్నారు. వీలయినంత సరళతరంగా, సులభంగా పరీక్షలు నిర్వహించినప్పుడే వారు స్వేచ్ఛగా పరీక్షలు రాసే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి భవిష్యత్తులో పరీక్షలను విద్యార్థులకు వారి స్థాయిలో మాత్రమే పరీక్షలు ఉండేలా ఎస్సీఈఆర్టీ, విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి

టీడీపీ యువనేత గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి పట్టభద్రులంతా ఓటు వేసి గెలిపించాలని యువనేత గొంప కృష్ణ కోరారు. మండలంలోని వసి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం కోసం బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంచుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను ఇచ్చి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యువనేత కృష్ణ పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జ్ లు, యూనిట్ ఇంఛార్జ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతి పట్టభద్రుని ఇంటింటికీ వెళ్లి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. మేధావుల తరపున చట్టసభలో చదువుకున్న ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అనుభవం ఉన్న చిరంజీవి రావుకి శాసనమండలిలో వాణి వినిపించే అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్ర శేఖర్, జుత్తాడ రామసత్యం, కిలపర్తి హరి, వసి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో నేల సారవంతం

రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్

విశాలాంధ్ర-వేపాడ: నవధాన్యాల సాగుతో నేల గుల్ల బారి సారవంతంగా తయారై తదుపరి అధిక దిగుబడి సాధించవచ్చునని సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ హేమ సుందర్ అన్నారు. కొత్తవలస డివిజన్ వేపాడ మండలంలోని బొద్దాం గ్రామంలో గల సుస్థిర వ్యవసాయ కేంద్రం సి ఎస్ ఏ రీజనల్ కోఆర్డినేటర్ పి.వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నవధాన్యాల వాటి వలన ఉపయోగాలు గురించి వివరించారు. ఎకరాకి 13 కేజీలు 30 రకాల విత్తనాలను కలిపి వరి పంటకు ముందు నేలలో కలియ దున్నడం వలన భూమి బాగా గుల్ల భారీ తేమశాతం తట్టుకొని పంట బాగా పండుతుందని అలాగే వానపాములు వృద్ధి చెందుతాయన్నారు. అలాగే 10 నుంచి 15 టన్నులు పచ్చిరొట్టెరువు తయారవుతుందని వివరించారు. అనంతరం నవధాన్యాల సాగు చేద్దాం నేల తల్లి ఆరోగ్యం కాపాడుదాం అనే ప్రతిజ్ఞ రైతులతో చేయించారు. అలాగే సిబ్బందితో విత్తన గుళికలు చేయించి వాటి తయారు ఉపయోగ విధానం వివరించారు. కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది సి ఎస్ ఏ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం సర్వజన హాస్పిటల్ కి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేత

విశాలాంధ్ర-దత్తిరాజేరు :మండల పరిధిలో గల వంగర గ్రామానికి చెందిన కిల్లాడ చిట్టెమ్మ విజయనగరం లో ఉన్న సర్వ జన హాస్పిటల్ లో చికెత్స పొందుతుంది అదే గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ ఇమంది రవి బుధవారం హాస్పిటల్ కి వెళ్లి వృద్ధాప్య పింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు.

టిడిపి అభ్యర్థి చిరంజీవి రావుకు ఓటువేసి గెలిపించాలి

విశాలాంధ్ర-సీతానగరం: మూడుజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థిగా టీడీపీ తరుపున పోటీచేస్తున్న డాక్టరు వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర పరిశీలకులు గోవిందరాజులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు.బుధవారం వారంతాకలిసి మండలంలోని జోగమ్మపేటలోను, గ్రామంలోగల కెజిబివి, ప్రతిభా, సాంఘీక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.పట్టభద్రుడైన ప్రతీఓటరు తమ అమూల్యమైన ఓటును ఆలోచన చేసి విజ్ఞుడైన చిరంజీవిరావుకు వేయాలని కోరారు. విద్యావంతుడైన చిరంజీవిరావును గెలిపిస్తే పట్టభద్రులు సమస్యలపట్ల అవగాహన ఉన్నందున వారిసమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తారని చెప్పారు. వారందరికీ కరపత్రాలు అంద జేసి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పెదభోగిలిసర్పంచ్ తేరేజమ్మ గరికయ్య, టీడీపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, బుడితిశ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, సింహాచలం నాయుడు, బి లక్ష్మణ, యోగేశ్వరరావు, శంకరరావు మాస్టారు, చింతాడ సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషిచేయాలి : ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం చీపురుపల్లి నియోజకవర్గ వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తొలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరిన విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), విజయనగరం జిల్లా వైసీపీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, మాజీ డీసీఎంఎస్ అధ్యక్షులు పెదబాబు, పార్టీ నాయకులు కె.వి సూర్యనారాయణ రాజు, చీపురుపల్లి మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాస్‌రావు, గరివిడి, మేరకముడిదం, గుర్ల ఎంపిలు, జడ్పీటీసీలు చీపురుపల్లి, నియోజకవర్గసర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే శంబంగి, జడ్పీ చైర్మన్ మజ్జి సమావేశం

విశాలాంధ్ర-బొబ్బిలి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ వైసీపీ తరపున పోటీ చేస్తున్నారని ఆయన గెలుపునకై నియోజకవర్గంలో గల ముఖ్య నాయకులంతా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు , జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం సాయంత్రం బొబ్బిలి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బొబ్బిలి నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణ కార్యాచరణపై నాయకులకు పలు సూచనలు చేశారు.పార్టీ నాయకులు నియోజక వర్గంలో వివిధ మండల మరియు గ్రామాలలో ఉన్న ఓటర్లను కలిసి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు,బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, వివిధ మండలాల ఎంపీపీలు,జడ్పిటిసిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



విశాలాంధ్ర-తెర్లాం: విద్యావంతుడు ప్రజలకు, విద్యార్థులకు, మంచి సేవలు అందించేందుకు ఒక మంచి వ్యక్తిని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించిందని ఇటువంటి వ్యక్తిని మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబి నాయన అన్నారు. బుధవారం మండలంలో వెలగవలస గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవి రావు కు మద్దతుగా ప్రచారం చేశారు ఎమ్మెల్సీ ఓటర్లను ఇంటి వద్దకు వెళ్లి 13వ తారీఖున జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ఓటు ఉన్న ప్రతి అభ్యర్థి టిడిపి అభ్యర్థికి మద్దతుగా నిలబడాలన్నారు. మీ మొదటి ప్రాధాన్య ఓటును టిడిపి అభ్యర్థి కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిపల్లి వెంకట నాయుడు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు ,మండల నాయకులు చేపన శశి భూషణ్ రావు, గ్రామ నాయకులు జగన్నాధరావు ,రమణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి స్థానం కోసం ఈ నెల 13న జరగనున్నఎన్నికల ప్రక్రియలో భాగంగా, పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి బుధవారం సందర్శించారు. జిల్లా ఎస్పి దీపికా పాటిల్‌తో కలిసి, ఆమె ఏర్పాట్లను తనిఖీ చేశారు. జోనల్, పోలింగ్ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. విజయనగరం కంటోన్మెంటులోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, మహారాజా కళాశాల, కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాల, మహారాజా సంస్కృత ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు తదితర కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. క్యూలైన్ల ప్రక్కనే కుండలతో నీటిని ఉంచాలన్నారు. కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. ఎండ తీవ్రంగా ఉండటం వల్ల, నీడకోసం షామియానాలు వేయాలన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు క్యూలైన్ల ప్రక్కన నమూనా బ్యాలెట్ పత్రాలను అంటించాలని సూచించారు. ప్రతీ పోలింగ్ బూత్‌కు వేర్వేరు క్యూలైన్లను ఉండాలని, అందుకు తగినట్టుగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా, ఓటింగ్ ప్రక్రియ వేగంగా జరిగేందుకు అవసమైన అన్నిరకాల చర్యలనూ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలవద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి దీపికా పాటిల్ చెప్పారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, బిఎల్‌ఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో, ఓటర్ స్లిప్పుల పంపిణీపై బిఎల్‌ఓలను ఆరా తీశారు. తక్కువ స్లిప్పులను పంపిణీ చేసినవారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంపిణీ శతశాతం జరగాలని, స్వయంగా వెళ్లి స్లిప్పులను ఓటర్లకు అందజేయాలని సూచించారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో, ఎన్నికల ప్రక్రియలో వలంటీర్లను ఎట్టిపరిస్థితిలోనూ వినియోగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జోనల్ ఎన్నికల అధికారులు పిఎన్‌వి లక్ష్మీనారాయణ, బి.రాంగోపాల్, విజయనగరం డిఎస్‌పి శ్రీనివాసరావు, తాశిల్దార్ బంగార్రాజు, ఇతర రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న కలెక్టర్

మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

ఎంపిపీ సురేష్ ముఖర్జీ

విశాలాంధ్ర-వంగర: మండలంలోని అన్నిగ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొనున్నట్లు ఎంపిపీ సురేష్ ముఖర్జీ తెలియజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలోఆయనమాట్లాడారు. ఏ గ్రామంలో మంచినీటి కిఇబ్బందులు పడుతున్నట్లు తనదృష్టికి వచ్చిననూ, నీటికిఇబ్బందులు లేకుండా ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీ, సర్పంచు లు,తాను సమిష్టిగా తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైనచర్యలుచేపట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఇంటింటికీ మంచి నీటి కుళాయిలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.మండలం లో ఇప్పటికే వంగర, ఓని మగ్గూ రు,కొట్టిశ,మడ్డువలస, జగన్నాధవలస, జేకె గుమ్మడ గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు.పూర్తి చేసినట్లు ఆయన తెలియజేశారు. అంతేకాక మరో 35 గ్రామాల్లో ఇంటింటికుళాయిలు ఏర్పాటుకు అంచనాలు తయారుచేసి నిధులు మంజూకు ప్రతిపాదనలు పంపించామన్నారు. అంతేకాక పశువులు, తదితర మూగజీవాలకు, తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆయనపేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, తదితరవాటిని నింపించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకొంటున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే తోటపల్లి కుడి ప్రధాన కాల్వనుంచి గత 10 రోజులు నుండియు నీరు విడచిపెట్టారని ఆయనచెప్పారు. ఇప్పటికే కొన్నిగ్రామాలకి అందుబాటులోకి నీరువచ్చిందని, ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు, పెద్దలు చెరువులునింపుకొనేటట్లు చూడాలని కోరారు. కొన్ని గ్రామాల్లో మంచి నీటి బోర్లు పాడై ఉన్నాయని, వాటికి, మరమ్మ తులు చెప్పట్టాలన్న విలేఖర్ల ప్రశ్నలకు అలాంటి గ్రామాలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోనున్నట్లు సురేష్ తెలియజేశారు.

బీజెపి కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/ బెలగాం: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన జరుగు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేయుచున్న కోరెడ్ల రమాప్రభకి సిఐటియు మద్దతు తెలియజేస్తుందని కావున మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటినుండి కార్పొరేట్ అధిపతులకు దాసోహమై సామాన్యులను, రైతాంగాన్ని, కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులకు ఉన్న పెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేస్తున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తుందని విమర్శించారు. కోట్లాదిమంది రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికులు ఉద్యోగుల ఉద్యోగ భద్రతను లేకుండా చేస్తుందని, నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుల జీవనాన్ని తీవ్రంగా నష్టంపరుస్తుందని విమర్శించారు. బిజెపి అవలంబిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మన్మధరావు, జిల్లా కార్యదర్శి బివి రమణ, కోశాధికారి గొర్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీ, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఏఐఎస్ఎఫ్



విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం, పౌష్టికాహారం వంటి మౌలిక సదుపాయాలు సక్రంగా అమలుచేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో యాదవ్ వీధి జంక్షన్ వద్ద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యా ర్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు తోడుగా ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపా యాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పర్యవేక్షణ చేయాల్సివలిసిన సంబంధిత శాఖ అధికారు లు పర్యవేక్షణ చేయడం లేదని దీంతో సంబంధిత సంక్షేమ శాఖ అధికారులు విద్యార్థుల సమస్యలు పట్టించు కోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు నాడు నేడు ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు విడుదల చేసి, హాస్టల్ మరమ్మత్తులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమ అధికారులను నియామకం చేయకపోవడంతో అనేక సంక్షేమ వసతిగృహాలకు ఇన్చార్జిలు నియామకు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మేస్, కాస్మెటిక్, చార్జీలు అన్నీ కూడా పూర్తిగా తొలగించి అన్యాయం చేశారని అన్నారు. అలాగే కుకింగ్ సిబ్బంది నియామకము చేయడం లేదని అన్నారు. బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని అఖిలభారతి విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో అనేకసార్లు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన సంబంధం శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని లేనియెడల భవిష్యత్తులో చలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

జంగ్లీ కులపతి అంతంలేని పోరాటం" పుస్తకం ఎంతో స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఉపకులపతి రాసిన జంగ్లీ కులపతి అంతంలేని పోరాటం - ఒక ఆత్మ కథ అనే పుస్తకం లో ఎన్నో ముఖ్యమైన అంశాలు పొందుపరచబడ్డాయని ఈ పుస్తకం ద్వారా రచయత తన అనుభవాలను, భాద-సంతోషం, విజయం-అపజయం, కష్టం-సుఖం, గౌరవం-అవమానం తదితర అంశాలను పొందుపరచారని ఈ విషయాలు యువతను ఒకింత ఆలోచించేలా చెయ్యడమే కాకుండా కొన్ని చాప్టర్లలో కంట తడిని కూడా పెట్టించాయని మాజీ ఎంపీ డాక్టర్ డి వి జి శంకర్ రావు తెలిపారు. స్థానిక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో, బుధవారం జంగ్లీ కులపతి అంతంలేని పోరాటం అనే స్వీయ కథ ఇతివృత్తంగా ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని రాసిన పుస్తకం ఆవిష్కరణ మరియు పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రముఖ పుస్తక ప్రచురణ సంస్థ ఎమెస్కో అధినేత విజయ కుమార్ ఆవిష్కరించగా డాక్టర్ డి వి జి శంకర్ రావు కు ప్రధమ కాపీ ని అండ జెయ్యడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం తొలుత ఇంగ్లీషులో, హిందీ లో ప్రచురితమవగా దానిని తెలుగులో డాక్టర్ రంగనాథ రామచంద్ర రావు అనువదించగా ఎమెస్కో ప్రచురణ సంస్థ తీసుకొచ్చిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవీ పుస్తకాన్ని విశ్లేషిస్తూ ఈ పుస్తకం లో ప్రొ. టి వి కట్టిమని తాను ఇందిరా గాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ అమరకంటక్ లో తన ఆరు సంవత్సరాల అనుభవాల సంపుటి ని కళ్ళకు కట్టినట్లు వివరించారని, ఒక మేకలు మేపుకొనే, మట్టిపని చేసే వ్యక్తి కష్టపడి పనిచేసే తత్వం, అకుంఠిత దీక్ష, పరిపాలనా దక్షత, మానవత్వం కలగలిపి ఏవిధంగా విశ్వ విద్యాలయాన్ని అభివృద్ధిపదంలో నడిపించారో కళ్ళకు కట్టినట్లుగా రాసారని తెలిపారు. అనంతరం విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ జక్కు రామ కృష్ణ మాట్లాడుతూ అడవితల్లి బిడ్డ, ప్రకృతి తప్ప ఏ అచ్చెదనా ఎరుగని ఒక సాధారణమైన కుర్రవాడు ఈ రోజు మన ఎదురుగా మహా మనీషిగా ఉన్నాడని రెండు ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాలకు ఉప కులపతిగానే కాకుండా జాతీయ విద్యావిధానం డ్రాఫ్ట్ మరియు ఇంప్లీమెంటేషన్ సభ్యునిగా ఎదగడం, వివిధ దేశాలు సందర్శించి భారత జాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన వైనాన్ని కొనియాడారు. సిటియు పరిపాలనాధికారి డా. ఎన్ వి ఎస్ సూర్యనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీతం విద్యాలయాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, నాలుగెస్సుల రాజు, ఎన్నా. ర్యకాంతి, స్పార్క్ పద్మనాభం, కమలానాభం బాల మురళి, సుభద్రాదేవి, దాసరి తిరుపతినాయుడు తదితర సాహితీ వేత్తలు, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు పార్టీల ప్రచారాలు

ఎమ్మెల్యే కడుబండి ప్రచారం / ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర -జామి: గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు అనగానే పెద్దగా పట్టించుకునే వారు కాదు. కానీ ఈసారి పట్టభద్రుల ఎన్నికను అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్ష తెలుగుదేశంతోపాటు పిడిఎఫ్ సంఘాల ప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఎస్‌కోట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్‌లు విడివిడిగా సైతం పట్టభద్రుల ఎన్నికల ప్రచారం తమ మద్దతు అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావు కోసం చేస్తున్నారు. ఇక టీడీపీ యువనేత, సేకార్యక్రమాలతో నియోజకవర్గంలో పేరు తెచ్చుకున్న ఎన్ఆర్ఐ గొంపకృష్ణ ఈఎమ్మెల్సీ ఎన్నికలలో తానే అభ్యర్థిని అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ వైసీపీకి చెందిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గడపగడపరూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మించి మరీ గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తిరుగుతున్నారు. రోజూ గృహసారదులు సమావేశాలను నిర్వహిస్తూ, సచివాలయాల సమీక్షలు పేరుతో తమ ప్రచారాన్ని జోరుగా చేస్తున్నారు. అధికార పార్టీకి ఈఎన్నికలు ప్రతిష్టాత్మకమని అధిష్టానం హెచ్చరించడంతో పార్టీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలువు కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభ ప్రచారం చాపకిందా నీరులా కొనసాగుతోంది. మద్దతు సంఘాలుకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్ళి అభ్యర్థి గెలుపుకు పాటుపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇలా ప్రచారాలు చేయడం చూపి పట్టభద్రులు ఆశ్చర్యపోతున్నారు.

ప్రచారంలో ఎన్ఆర్ఐ గొంపకృష్ణ

కీ॥శే పెంకి ఈశ్వరుడుకు ఘన నివాళి

విశాలాంధ్ర-బెలగాం: స్వర్గీయ కీ.శే పెంకి ఈశ్వరుడు సంతాప సభ అతని స్వగ్రామం బలిజిపేట మండలం అజ్జాడ గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతని కోడలు ప్రత్యూష జ్యోతిప్రజ్వలన చేయగా గంగాడ గ్రామానికి చెందిన అతని మిత్రులు ఈశ్వరుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు బ్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరుడు జీవిత విశేషాలు, ఉపాధ్యాయ ఉద్యమంతో ఎపిటిఎఫ్ (1938) తో అతను నిర్వహించిన చురుకైన పాత్రను ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో సభా ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు మాట్లాడుతూ కీ.శే ఈశ్వరుడు సంఘానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన అడుగు జాడలలో నడవాలని, ఇదే అతనికి ఘన నివాళిగా పేర్కొన్నారు. ఐఎఫ్ఈఎ ఉపాధ్యక్షులు వై. సత్యం మాట్లాడుతూ పెంకి ఈశ్వరుడు కష్టాలను, సుఖాలను అనుభవించిన గొప్ప వ్యక్తని సంఘం పట్ల నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తిగా తెలియచేశారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు, ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, విశాఖపట్నం జిల్లా ఎపిటిఎఫ్ బాధ్యులు, బలిజిపేట, సీతానగరం మండలాల ఉపాధ్యాయులు, సోదర ఎపిటిఎఫ్ 257 విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా బాధ్యులు బంకురు జోగినాయుడు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మారిక రోడ్డు పనులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని మారిక రోడ్డు పనులు పునః ప్రారం భించడంతో మారిక గిరిజనులలో ఆనందం వ్యక్తం అవుతుంది. నిధులుండి వర్షాలు, పేరుతో పనులు నిలిపివేసిన గుత్తేదారు గిరిజనులు ఆందోళన చేస్తామని హెచ్చరించడం స్పందించిన అధికారులు రహదారి పనులను మంగళవారం నుండి ప్రారం భించారు. ఎన్నో ఏళ్లగా మారిక గిరిజనులకు కలగా మారిన రహదారిని గుత్తేదారు పనులు ప్రారంభించి నిర్మాణానికి పూను కోవడంతో వారి కల నెరవేర ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రహదారి పనులను వేగవంతం చేయించి పక్క రహదారి సౌకర్యాన్ని కల్పించాలని గిరిజనులు, గిరిజన నాయకులు కోరుతున్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయండి

ఈఓపీఆర్డీ సూర్యనారాయణ

విశాలాంధ్ర-వేపాడ : మండలం లోని బొద్దాం, కొండ గంగుబూడి గ్రామ న చి వాలయాలను బుధవారం మండల పంచాయతీ విస్తరణ అధికారి సూర్యనారాయణ సందర్శించి ఇంటి పన్ను వసూలను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు.అలాగే బొద్దాం సచివాలయ సిబ్బందిని జగనన్న స్వచ్ఛ సంకల్పం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పరిశీలించారు. అలాగే కే.జీ పూడి సచివాలయాన్ని సందర్శించి, రికార్డులను, ఉద్యోగుల హాజరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈఈ మహమ్మద్ ఆలీ. పంచాయతీ కార్యదర్శి జి పద్మ పాల్గొన్నారు.

కొత్తగా మండలాలు ఏర్పాటుకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రంలో కొత్త గా 6 మండలాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లా కేంద్రం ఉన్న మండలాలను రెండేసి మండలాలుగా చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా విజయనగరం, చిత్తూరు, నంద్యాల,అనంతపురం,ఒంగోలును అర్బన్ ,రూరల్ మండలాలుగా మచిలీపట్నం మండలాన్ని మచిలీపట్నం సౌత్, నార్త్ మండలాలుగా విడదీస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ విడుదలైన 30 రోజుల్లో కొత్త మండలాలకు సంబంధించి ఏమైనా, అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఆయా జిల్లా కలెక్టర్లకు ప్రజలు తెలియజేయవచ్చు. విజయనగరం జిల్లా కేంద్రానికి సంబంధించి రూరల్ మండలం ఏర్పాటు చేయడంతో పాటు అర్బన్, రూరల్ మండలాలకు ఇద్దరు తహశీల్దారులను నియమిస్తారని తెలుస్తోంది.

5, 6తేదీల్లో ధర్నాను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధానసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఈనెల 5, 6తేదీలలో జిల్లాలోని పాత తాలూకా కేంద్రాలలో ధర్నాను నిర్వహించనున్నట్లు పార్వతీపురం మన్యంజిల్లాశాఖ ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు బుదవారం సీతానగరం ఉన్నత పాఠశాలలో జరిగిన ఒకసమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, కొత్త వేతన కమీషన్ ఏర్పాటు, కరువు భత్యం బకాయిలచెల్లింపు, ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ చెల్లింపులు మొదలగు సమస్యలు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్నాయని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందనిప్రకటిస్తూ, ఉపాధ్యాయులకు మాత్రం ప్రతినెలా మొదటి తారీకున జీతాలు చెల్లించకపోవడంపట్ల అసహనం తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5, 6 తేదీల్లో ఆయా తాలూకా కేంద్రాల్లో జరిగే ధర్నాలో ఉపాధ్యాయ, ఉద్యోగ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బలిజిపేటమండల శాఖ అధ్యక్షుడు గుల్లరామారావు, సీనియర్ కార్యకర్తలు దోకలరాము, బంకురు జోగినాయుడు తదితరులుపాల్గొన్నారు.

తగ్గిన కనక మహాలక్ష్మి అమ్మవారి ఆదాయం

విశాలాంధ్ర- చీపురుపల్లి : చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఆదాయం గత రెండేళ్ల కంటే తగ్గింది.ఈ ఏడాది జాతర సందర్భంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, దర్శనాల రూపంలో వసూలైన మొత్తం రూ.21.24, 878 కాగా, గత ఏడాది 25,60,784 రూపాయలు. మొత్తం మీద గతేడాది కంటే సుమారు 4 లక్షలరూపాయల వరకు ఆదాయం తగ్గిందని తెలుస్తోంది. అయితే ఈ ఏడాది గతంలో కంటే భక్తులు పోటెత్తిన వైనం చీపురుపల్లి వాసులంతా ఎరిగిందే. భారీగా భక్తులు తరలి వచ్చినా, ఆదాయం మాత్రం తగ్గడం కన్పిస్తోంది. అమ్మవారి హుండీ ఆదాయం ఈ ఏడాది 12, 89, 932రూపాయలు కాగా, గతేదాది 16, 78 648 రూపాయలు. అమ్మవారి హుండీ ఆదాయంలో కూడా ఈసారి తగ్గుదల కన్పిస్తోంది. ఇక శీఘ్ర దర్శనం, విశిష్ట దర్శనం, విఐపి దర్శనాల కింద వసూలైన మొత్తం కూడా గత రెండేళ్లతో పోలిస్తే తక్కువగానే ఉంది.

విద్యావంతులను శాసనమండలాలకు పంపిస్తే మరింత అభివృద్ధి

ఉపముఖ్యమంత్రి రాజన్నదొర పిలుపు

విశాలాంధ్ర-పాచిపెంట : విద్యావంతులను శాసనమండలికి పంపిస్తే ఉత్తరాంధ్రలో మరింత అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు.రాష్ట్రంలో మునుపెన్నడు లేనివిధంగా ఓపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తమ మద్దతును అందజేయాలని పట్టభద్రులను కోరారు. బుధవారం పాచిపెంట మండలం కేంద్రంలో పట్టభద్రుల శాసనమండలికి జరుగుతున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు తమ ఓటు ద్వారా విజయం చేకూర్చాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సాలూరు శాసనసభ్యులు పీడిక రాజన్న దొర కోరారు. మండల కేంద్రమైన పాచిపెంట బుధవారం ఏర్పాటుచేసిన పట్టభద్రుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాలూరు నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యుడిగా ఎన్నికైన కీర్తి ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో తానేనని అందుకు మీ అందరూ దీవెనలు తనకు మెండుగా పని చేశాయని విద్యావంతుల హర్షధ్వనుల మధ్య రాజన్న దొర తెలిపారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో 22 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కు సంపూర్ణమైన మద్దతు లభిస్తున్నందున విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శాసనసభ్యులు మంత్రులు పార్లమెంట్ సభ్యులతో పాటు శాసన మండల కి కూడా మన ప్రతినిధులను పంపించినట్లయితే విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు భవిష్యత్తులో మంచి జరిగే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో విశాఖ జరుగనున్న పరిశ్రమల ఏర్పాటు సమ్మేట్ జయప్రదం కాగలదన్న ఆశ భవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సమ్మేట్ ద్వారా అనేక రకాలైన పరిశ్రమలు ఏర్పాటు కొరకు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల నిరుద్యోగ సమస్య సమ్మోలంగా తొలగేఅవకాశాలు లేకపోలేదని మంత్రి అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు సామాజిక సేవ తత్పరుడు విద్యావేత్త పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందిన మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలిచినట్లయితే కచ్చితంగా ఎప్పుడైనా తమ సమస్యలపై స్పందించే అవకాశం అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆయన పేరు ఎదురుగా ఒకటో నెంబర్ వేసి ఘనవిజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు కొర్రజన్ని సింహాచలం, వైసీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాల నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి డోల బాబ్జి పాచిపెంట మండల ప్రాదేశిక సభ్యుడు దండి ఏడుకొండలు, మండల అధ్యక్షురాలు బద్నాన ప్రమీల మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయల గౌరీశ్వరరావు, పద్మాపురం మాజీ సర్పంచ్ వైకాపా నాయకుడు పాచిపంట వీరమనాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

జగనన్న కాలనీలను సిద్ధం చేయాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో ఆమిటి జగనన్న హౌసింగ్ కాలనీని ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సామూహిక గృహప్రవేశాల కొరకు ఇళ్లను సిద్ధంగా చేయాలని లబ్ధిదారులను కోరారు. పనులు వేగంగా పూర్తి చేయడానికి, ఎప్పటికప్పుడు బిల్లులు నమోదు చేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కొమరాడ: ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలని తహశీల్దార్ సీహెచ్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓ సమావేశం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన కొమరాడ జడ్పీహెచ్ స్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని, దీనికోసం పూర్తి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. మండలంలో మొత్తం ఎమ్మెల్సీ ఓటర్లు 648 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ పాండు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఎస్.కోట గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎంటర్ ప్రైజెస్ అధినేత కేదారశెట్టి నాగేశ్వరరావు రూ.7 వేల విలువ చేసే వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఎస్.కోట శాఖా గ్రంథాలయానికి బహుమతిగా బుధవారం అందజేశారు. నాగేశ్వరరావుకి గ్రంథాలయ పాఠకులు, లైబ్రేరియన్ దామోదర్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

పాఠశాలను ఎంపీడీఓ తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో ఆమిటి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.ఓ.ప్లాంట్, శిక్షణా తరగతులు, మధ్యాహ్న భోజన పథకము, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్కూళ్లను నాడు - నేడు క్రింద అన్ని వసతులను కల్పిస్తోందన్నారు. విద్యార్థులకు సరైన రీతిలో బోధించి విద్యావంతులను చేయాలని, వాటర్ ప్లాంట్ ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి చర్యలను చేపట్టాలని సూచించారు.

ఉత్సాహంగా టైరు బండి పరుగు పోటీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠాపన పూజోత్సవాల్లో భాగంగా మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉత్సాహంగా టైరు బండి పరుగు పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ మిడతాన చిన్నం నాయుడు ప్రారంభించారు. రాత్రి రేలారే రేలా జానపద నృత్యాలు జరిగాయి.

చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర - వంగర: ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం వంగర తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఐజాక్, డిప్యూటీ తహశీల్దార్ సుందరరావులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వి.శ్రీనివాసరావులు చలివేంద్రాలను ప్రారంభించారు. మంచి నీటిని వృధా చేయవద్దని, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాల్లో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాగరం ఆంజనేయస్వామి తీర్థం

విశాలాంధ్ర - జామి: మండలంలోని జాగరం గ్రామంలో బుధవారం శ్రీ ఆంజనేయస్వామి తీర్థం ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ మాజీ అధ్యక్షులు రెడ్డి పైడి బాబు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధులలో పండుగ వాతావరణం నెలకొంది .సాయంత్రం గ్రామ సమీపంలోని చెరువులో ఎడ్లబల్ల పోటీలను నిర్వహించారు. మొత్తం 10 ఎడ్ల బళ్ళు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవుడి నాయుడు, పైడపునాయుడు, ఫారెస్ట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కురుపాం: మండలంలోని గుమ్మ గ్రామంలో టీడీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ నాయకులు అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి, మండల కన్వీనర్ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోల రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నాయకులు కృష్ణ బాబు, వెంకట్రావు, నరేష్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ గురజాడలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జవహర్ లాల్ నెహ్రూ గురజాడ యూనివర్సిటీలో బుధవారం సైన్స్ డేను పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడగలుగుతున్నామన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జి.శిరీష, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ, డాక్టర్ జి.అప్పలనాయుడు, ఎం.చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఖాదర్ బాబా 64వ ఉరుసు మహోత్సవ్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని బాబామెట్ట ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన సుప్రసిద్ధ ఖాదర్ బాబా పుణ్య క్షేత్రంలో 64వ ఉరుసు మహోత్సవ్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ ఉత్సవం 3 రోజుల పాటు ఘనంగా జరగనుంది. హజరత్ సూఫీ సెహన్షా సయ్యద్ ఖాదర్ వలి ఔలియా వారి గంధ మహోత్సవాలు గురువారం ప్రారంభమై మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని దర్గా, దర్బార్ షరీఫ్ ధర్మకర్త(ముతవల్లి) హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఔలియా, వారి కుమారులు డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) తెలిపారు. తొలి రోజు ఉదయం దివ్య ఖురాన్ పారాయణం, జెండా మహోత్సవం, చాదర్ సమర్పణతో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమౌతాయని తెలిపారు. ప్రధాన ఘట్టంగా రెండో రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు ఖురాన్ పఠనం, పది గంటలకు దర్బార్ షరీఫ్ నుంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీరు మేళా ఖావ్వాలీలతో ఖాదర్ బాబా మహా సూఫీ సుగంధ మహోత్సవం జరగనున్నట్టు చెప్పారు. నగర వీధుల్లో బాబా సందల్ ఊరేగింపు జరుగుతుందని, దర్బార్ షరీఫ్ లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ లంగర్ ఖానాలో దివ్యన్న సమారాధన జరగనున్నట్టు తెలిపారు. మూడో రోజు శనివారం ఖురాన్ షరీఫ్ పఠనం, చాదర్ సమర్పణ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చీమలపాడు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్, పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ వారి ఆధ్యాత్మిక సందేశం ఉంటుందని తెలిపారు. వేలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం తాగు నీరు, భోజన, వసతి సౌకర్యాలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖలీల్ బాబు తెలిపారు.

బాల్య వివాహాలకు దూరంగా ఉండండి

ఎస్బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదివి తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ముందుకు సాగాలని, బాల్య వివాహా లకు దూరంగా ఉండాలని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో ఎస్బీసీసీ విభాగం ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. బుధవారం పట్టణంలో ప్రభుత్వ మహారాజా సంస్కృతిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనతకు కారణాలు, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి ఒకరికి హీమోగ్లోబిన్ 12-15 శాతం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.లలిత కుమారి, ఉపాధ్యాయులు ఇ.రామునాయుడు, కె.తవుడుబాబు, ఎఎన్ఎం వరలక్ష్మీ, మహిళా సంరక్షణ కార్యదర్శి త్రివేణి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి: తహశీల్దార్

విశాలాంధ్ర - సీతానగరం: ఈనెల 13న జరగనున్న పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు పూర్తి సహకారాన్ని అందించాలని తహశీల్దార్ ఎన్వీ రమణ కోరారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నియమావళి తూచ తప్పకుండా పాటించాలని కోరారు. ఓటర్లు అందరికీ నేటినుండి ఓటు స్లిప్పులు సచివాలయం, పంచాయతీ సిబ్బంది అందజేస్తారని చెప్పారు. మండలంలోని సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదోతరగతి గదిలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల ఆదేశాలు మేరకు ఎన్ని కలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైఎస్సార్సీపీ తరుపున పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములునాయుడు, ఎంపీటీసీ సూర్య నారాయణ, టీడీపీ అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, సీపీఐ, పిడిఎఫ్ తరపున రెడ్డి లక్షుము నాయుడు, ఈశ్వరరావు, గవర వెంకటరమణ, బీజేపీ అధ్యక్షులు బాలూ యాదవ్, జనసేన తరుపున పోతల గౌరి శంకర్, రమేష్, ఆర్ఐ కరుణాకర్, వీఆర్ఓ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర - కొమరాడ: మండలంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులాన్ని బుధవారం పార్వతీపురం, విజయనగరం జిల్లాల సమన్వయకర్త బి.చంద్రావతి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, భోజనశాలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయుల రికార్డులను, పరీక్షా పత్రాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో సూచనలు చేశారు. నేషనల్ లెవల్ ఒలింపియాడ్ నిర్వహించిన పరీక్షలో ఎంపికైన 24 మంది సైన్స్, 37 మంది ఇంగ్లీష్, లెక్కలులో 7 గురు బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను డి.సి.ఒ చంద్రావతి సత్కరించారు. 5 వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ రజనికుమారి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గదుల వెంకట్రావు ఆధ్వర్యంలో జిల్లా ఆర్టీ కమిషనర్ వద్దే సురేందర్‌ని కలిసి ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం అందజేశారు. పట్టణంలో పార్కింగ్ స్థలాలు లేక ప్రజలు ఎక్కడపడితే అక్కడ టూ వీలర్, త్రీ వీలర్ వాహనాలను పార్కింగ్ చేయడం వలన పోలీసులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధిక చలానాలను వసూలు చేస్తే కష్టపడిన డబ్బులు చలానాలకే సరిపోతున్నాయని అన్నారు. పట్టణంలో హెల్మెట్ వాడని వారికి అపరాధ రుసుము వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో చాలామంది కూలి పనుల కోసం, తాపీ పనుల కోసం సుదూర ప్రాం తాల నుంచి వచ్చి కూలినాలి చేసుకొనుటకు టూవీలర్‌పై ప్రయాణం చేస్తారని తెలిపారు. పార్కింగ్ చేశారనే కారణంతో అపరాధ రుసుములను వసూలు చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, మధ్య అప్పారావు, ఎస్ఎస్ రెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్ గెలుపునకు సహకరించండి

విశాలాంధ్ర - పార్వతీ పురం టౌన్: ఉమ్మడి జిల్లాల ఉత్త రాంధ్ర పట్టబద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధా కర్‌ను అఖండ మెజారిటీతో గెలి పించాలని కోరుతూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశాల మేరకు పార్వతీపురం మండలం సంఘం వలస, జమ దాల, జమ్మిడి వలస గ్రామాల్లో బుధవారం ఉదయం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఓటర్లను నేరుగా వారి ఇంటి వద్దనే కలుసుకుని తమ అభ్యర్థికి 1 ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బలగ నాగేశ్వ రరావు, మజ్జి చంద్రశేఖర్ ,కాపారపు సత్యం నాయుడు, యాళ్ళ ప్రతాప్, ముప్పల సత్యం నాయుడు ,వెంపల గుర్రాజు జెసిఎస్ మం డల కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, సర్పంచులు బడే శ్రీరంజన్, యాంద్రాపు తిరుపతిరావు, బడే రామారావు, కోడి వెంకట్ నాయుడు, బంకపల్లి రామకృష్ణ,భూపతి శేఖర రావు,వెన్నెల రామ కృష్ణ, యాళ్ల శ్రీరాములు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సత్వర న్యాయానికి ఉత్తమ వేదిక లోక్ అదాలత్

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: సత్వర న్యాయం పొందేందుకు ఉమ్మడి జిల్లాల ప్రజలకు శాశ్వత లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్లాపస్ (పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్) ఛైర్మన్ గరికిన దుర్గయ్య చెప్పారు. ఉచితంగా, వేగంగా న్యాయం పొందేందుకు ఇదొక ఉత్తమ వేదికని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాకు శాశ్వత లోక్ అదాలత్ స్థానిక జిల్లా కోర్టు సముదాయంలో బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్లాపస్ ఛైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సాధారణంగా మూడునెలలకోసారి జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించడం జరుగు తుందని, కానీ ఈ శాశ్వత లోక్ అదాలత్‌లో కొత్త కేసులను మాత్రమే విచారణ చేస్తామని చెప్పారు. ఇక్కడ విచారించే కేసుల్లో రాజీ కుదరకపోతే, తుది తీర్పు కూడా ఇక్కడే ఇవ్వడం జరుగుతుందన్నారు. విలేకర్ల సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి బిహెచ్‌వి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : గృహ నిర్మాణ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండల అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు వేగవంతం కావాలన్నారు. ఒక దశ నుండి మరో దశకు ప్రగతి త్వరితగతిన ఉండాలని ఆదేశించారు. నిర్మాణాలకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ సహాయకులతో పక్కాగా సమీక్షించాలని చెప్పారు. సామగ్రి అందుబాటులో ఉండాలన్నారు. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయని, స్వయం సహాయక సంఘాలకు గృహ రుణాలు ఇవ్వడం జరుగుతోందని, లక్ష్యాలు పూర్తి కావాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రీ సర్వే వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా. ఎంవిఆర్ కృష్ణాజి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం, జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఎస్.డి.వి రమణ, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, ఐటిడిఎ ఎపిఓ సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రచారాలు నిషేధం

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం: పాఠశాలల ప్రాంగణాల్లో ఎన్నిక ప్రచారాలు నిషేధమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకె మీనా అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం, ప్రచార సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ వంటి చర్యలు చేపట్టినా ప్రచారంలో పాల్గొన్నట్లు భావించడం జరుగుతుందని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫి ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతుందని, సూక్ష్మ పరిశీలకులు, సాధారణ పరిశీలకులకు ఫిబ్రవరి 27వ తేదీన, పోలింగ్ సిబ్బందికి ఫిబ్రవరి 28వ తేదీన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలో 18,520 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులు ద్వారా ఓటరు స్లిప్ లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు పాల్గొన్నారు.

అభ్యసన స్థాయి పెంపొందేలా విద్యా బోధన చేయాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో కాలంరాజుపేట ఎంపీయూపీ స్కూల్‌ను ఎంఈఓ జి.త్రినాథరావు పరిశీలించారు. తర్వాత విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిలు, రీడింగ్ రైటింగ్ స్కిల్స్, వర్క్ బుక్స్, హోం వర్క్, నోట్ బుక్స్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయి పెంపొందేలా విద్యా బోధన చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, టీచర్ డైరీలు, ఇయర్ ప్లాన్స్, తరగతి బోధన పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీరు నిర్వహణపై పలు సూచనలు చేశారు.

ఆలుగుబిల్లిలో రాతి క్వారీలు, క్రషర్లు తనిఖీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో మూడు రాతి క్వారీలు, క్రషర్లను తహశీల్దార్ డి.శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు. రాతి క్రషర్లలో రికార్డులను, స్టాక్ పాయింట్లు పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం బ్లాస్టింగులు నిర్వహి ంచాలని, లారీల్లో పరిమితికి మించి రాతి పిక్క తరలించినట్టయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల రాతి కొండల పేలుడు కారణంగా ఆలుగుబిల్లి గ్రామంలో పలు ఇళ్ల బీటలు వారుతున్నట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తహశీల్దార్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

నేటి నుండి జాకేరు రామాలయ 9వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో శ్రీ రామాలయం 9వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, అప్పల నాయుడు దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. మొదటి రోజైన గురువారం శ్రీ వీరాంజనేయ బైటో భజన, రెండవ రోజు శుక్రవారం మహిళా కోలాటం, భారీ అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, డీసీసీబీ చైర్మన్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఏపీజీఈఏ కౌన్సిల్ మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జామి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఈఏ కౌన్సిల్ మహాసభ ఈనెల 2వ తేదీన జిల్లా కేంద్రంలోని కృషి భవన్‌లో జరుగుతుందని, ఈ మహా సభను ఉద్యోగులంతా విజయవంతం చేయాలని ఆ శాఖ జిల్లా కార్యదర్శి కంది వెంకటరమణ కోరారు. బుధవారం మండలంలోని పోలీస్, విద్యా శాఖ, మండల పరిషత్ తదితర విభాగాలకు ఎస్.కోట తాలూకా అధ్యక్షురాలు ఎస్.భాగ్యరేఖతో పాటు పలువురు కమిటీ సభ్యులు నేరుగా వెళ్లి ఉద్యోగులను కలుసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగుల, పెన్షన్‌దారుల సమస్యలపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కౌన్సిల్ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ హాజరవుతారని, జిల్లా అధ్యక్షులు డి రామచంద్రరావు అధ్యక్షతన మహాసభ జరుగుతుందని తెలిపారు.

సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలోని మునకలవలస ఫారం పేట, ఉణుకూరు, అంబాడ సచివాలయాలను ఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాధరావు తనిఖీ చేశారు. ఆయా శాఖల రికార్డులను తనిఖీ చేశారు. సోషల్ వెల్ఫేర్, ఇంజనీరింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల పనితీరుపై చర్చించారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బెలగాం: ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పార్వతీపురం పట్టణ ఎస్ఐ ఎస్.కె ఫక్రుద్దీన్ హెచ్చరించారు. బుధవారం పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆకతాయిగా తిరుగుతున్న కొంతమంది వ్యక్తులకు, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ కళాశాలల నుంచి చదువు ముగించుకొని తమ ఇళ్లకు వెళ్లేందుకు విద్యార్థినిలు, అలాగే వివిధ గ్రామాల నుంచి చుట్టారకానికి వచ్చే మహిళలు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు బస్సుల కోసం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వస్తుంటారని, వారు ఇబ్బంది పడే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని చర్యలు తీసుకుంటామన్నారు.

వాలంటీర్లను తాత్కాలికంగా తప్పించాలి

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున ప్రభుత్వ పథకాలు అందజేసే వాలంటీర్లను విధులు నుంచి తాత్కాలికంగా తప్పించాలని విజయనగరం నియోజకవర్గం టీడీపీ నాయకులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టిడిపి నాయకులు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు అందజేయడం ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే అవకాశం ఉన్నందున వారిని విధుల నుంచి తాత్కాలికంగా తప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దల నర్సింగ రావు, ప్రసాదుల వరప్రసాద్, గంట పోలినాయుడు, ఆల్తి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌పై విద్యార్థులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఇంటర్న్ షిప్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు సూచించారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్ షిప్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఇంటర్న్ షిప్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా నూతన విద్యా విధానంలో భాగంగా డిగ్రీ విద్యార్థులకు మొదటి సంవత్సరం పూర్తి అయిన తర్వాత కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ 8 వారాలు అయిన తరువాత, రెండవ సంవత్సరం పూర్తయిన తర్వాత రెండు నెలలు ఇంటర్న్‌షిప్ వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జి.ఈరన్న, రమేష్ కుమార్, అధ్యాపకులు కే వాసుదేవరావు, డాక్టర్ సి.వి.ఎస్ .రవీంద్రనాథ్, పి భాస్కర్, చల్లా శ్రీనివాసరావు, వలి ఖాన్, బి సంధ్యారాణి పాల్గొన్నారు.

మండల పరిషత్ నిధులతో బోరు బావి ఏర్పాట్లు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని సోంపురం గ్రామపంచాయతీలో మండల పరిషత్ నిధులతో బోరు బావి ఏర్పాటు చేశారు. మండల పరిషత్ నుండి 1.20 లక్షలు మంజూరు చేయగా గ్రామ ఇలవేల్పు దేవత అయిన ముత్యాలమ్మ ఆలయం వద్ద బోరు బావి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, గొర్రిపోటు రమణ మాస్టర్, కోటంశెట్టి గణపతి, మిగతా వైసిపి నాయకులు పాల్గొన్నారు.